ప్రజాశక్తి

శుక్రవారం 25 ఆగస్టు 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

ఎన్నికల వ్యూహాలు!

- విశాఖ జిల్లాలో కొన్ని సీట్లపై వైసిపి అధిష్టానం కసరత్తు
- అభ్యర్థుల ఎంపికలోనూ ఆచితూచి అడుగులు
- పొత్తులు తేలితేనే అభ్యర్థుల వెల్లడి అంటోన్న టిడిపి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ జిల్లాలో రాజకీయ వేడి ఊపందుకుంటోంది. 2024 ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవలే రెండు ప్రధాన పార్టీలు తెలుగుదేశం, జనసేన అగ్రనేతలైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరూ విశాఖలో పర్యటించిన విషయం తెలిసిందే. వీరి పర్యటనలు, ప్రకటనలతో నిమిత్తం లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏయే సీట్లలో ఎవరిని బరిలో దించితే ఫలితం ఉంటుందో లెక్కలను తేల్చేపనిలో నిమగ్నమైంది. గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, విద్య, వైద్య రంగంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో లక్షల మంది జనం మరింత దగ్గరయ్యారన్న ఆశాభావంతో వైసిపి ఉంది. ఇవే కాకుండా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై ఈ పార్టీల విధానం, గంగవరం పోర్టు అదాని పరం అయ్యాక కార్మికులు, నిర్వాసితులకు పెరిగిన కష్టాలు, రైల్వే జోన్, మెట్రో రైలు ప్రాజెక్టులు సైతం ఎన్నికల అజెండా కానున్నాయి.

వైసిపి ఆశలు...

జిల్లాల పునర్విభజన, సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు, కొత్తగా ఉద్యోగాల కల్పన, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి పదవులు అప్పగించడం, కార్పొరేషన్ పదవులు పార్టీ నాయకులకు అప్పగించడం వంటి వాటితో 'పొలిటికల్ బూస్టింగ్' తమ పార్టీకి లభిస్తుందన్న అంచనాల్లో వైసిపి ఉంది. అదే సందర్భంలో సర్పంచులు, ఇతర స్థానిక సంస్థల్లో పదవులు వెలగబెడుతున్న అధికార పార్టీ నేతలు వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రదేశాల్లో అభివృద్ధి పనులకు నిధులు ప్రభుత్వం నుంచి రావడం లేదన్న ఆందోళనా వైసిపిని వెంటాడుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వీటన్నిటినీ పరిష్కరించుకునే దిశగా వైసిపి అధిష్టానం ఆలోచన చేస్తోందని తెలుస్తోంది. 2019 మాదిరిగానే జగన్ బొమ్మ, సంక్షేమ పథకాలు 2024 ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేస్తాయన్న ధీమాతో అత్యధిక మంది ఈ పార్టీ నేతలు చెప్పుకోవడం కనిపిస్తోంది.

పొత్తులపైనే ఆ రెండు పార్టీల గురి...

2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసే ముందుకెళతాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల కొరత ఈ పార్టీలను వెంటాడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గానికి ప్రస్తుతం ఉత్తరం నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన గంటా శ్రీనివాసరావును ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన కూడా తన సన్నిహితుల వద్ద ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. భీమిలిలో వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) గడచిన కొన్ని నెలలుగా గడప గడపకూ తిరుగుతూ తనదైన శైలిలో ప్రజలను ఆకర్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు. గత ఎన్నికల కంటే ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రజాఅభిమానం తనకు లభించనుందన్న అంచనాలతో వైసిపి కేడర్ ఇక్కడ పనిచేయడం కనిపిస్తోంది.

ఎలాగైనా అధికారంలోకి ఈ దఫా రావాలన్న పట్టుదలతో మిగతా 2లో..

నత్తనడకన ఇళ్ల నిర్మాణాలు

మంజూరు 58,624

పూర్తయినవి 14,262

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఇళ్ల నిర్మాణాలు ఆశించినంతగా జరగడంలేదు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం చెల్లిస్తున్న డబ్బులకు పూర్తికాకపోవడంతో లబ్ధిదారుడు పెద్ద ఆసక్తిచూపడంలేదు. సొంత డబ్బులు పెట్టుకొనే స్థోమతలేనివారు ప్రభుత్వం విడుదలచేస్తున్న డబ్బుల వరకు ఇళ్లు కట్టి మిగిలిన భాగం పూర్తిచేయలేక నిర్మాణాలు నిలిపివేస్తున్నారు. 2021 డిసెంబరు 17న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద అనకాపల్లి జిల్లాలో 58,624 గృహాలు మంజూరుచేసింది. రూ.1055 కోట్ల వ్యయంతో 681 లే-అవుట్లలో 34,333 ఇళ్లు, సొంత స్థలాల్లో 24,291 ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలని భావించింది. పూర్తి సబ్సిడీతో ఒక్కో ఇంటికి రూ.1.50 లక్షలు, ఉపాధి హామీ నిధుల కింద మరో రూ.30వేలు లబ్ధిదారునికి ఇవ్వనుంది. బిల్లులు సకాలంలో రాకపోవడం, ఇసుక, ఇతర నిర్మాణ సామాగ్రి సకాలంలో అందకపోవడంతో నిర్మాణాలు వేగంగా జరగడానికి ఆటంకంగా మారింది.

యస్.రాయవరం మండల కేంద్రంలోని సర్వశుద్ధిలో వైఎస్ఆర్ కాలనీ

మంజూరైన 58,624 ఇళ్లల్లో ఇప్పటివరకు 14,262 నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 4,986 నిర్మాణాలు ప్రారంభించలేదు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన 53,638 ఇళ్లల్లో పునాది దశలో 22,688 ఇళ్లున్నాయి. బేస్‌మెంట్ స్థాయిలో 11,622, రూఫ్ దశలో 1891 ఉన్నాయి. జిల్లా పరిషత్ సమావేశాల్లో పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సమస్య తీవ్రంగా ఉందని పలుసార్లు వాపోయారు. అయినా ఇసుక సమస్య కొనసాగుతోంది. అత్యధికంగా పాయకరావుపేట నియోజకవర్గంలో 13,039 ఇళ్లు మంజూరైనా, నిర్మాణాల్లో వెనుకబడింది. ఇళ్లు మంజూరైన నియోజకవర్గంలో అనకాపల్లి రెండో స్థానంలో ఉండగా నిర్మాణాల్లో అధమస్థానంలో ఉంది. ఇక్కడ 11,072 ఇళ్లు మంజూరుకాగా 1315 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేదు. ప్రారంభించిన 9757 ఇంటి నిర్మాణాల్లో 1764 పూర్తయ్యాయి. మిగిలిన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా మంజూరైన, పూర్తయిన ఇళ్ల వివరాలు

నియోజకవర్గం	మంజూరు	నిర్మాణప్రారంభం	పూర్తయినవి
పాయకరావుపేట	13,039	10,986	2,402
అనకాపల్లి	11,072	9,757	1,764
పెందుర్తి	3125	3025	1,276
యలమంచిలి	7,504	6,807	2,633
చోడవరం	6,907	6,795	2,296
నర్సీపట్నం	8,699	8,228	2,201

పూల ధరలకు రెక్కలు

వార్త 3లో..

క్షిపణి సాంకేతికతలో స్వావలంబనపై సదస్సు

వార్త మెయిన్ 3లో..

నగర కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

వార్త 2లో..

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న వెంకటరెడ్డి

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘీభావ ధర్నా

వార్త మెయిన్3లో..

పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు

ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి చెప్పారు. అర్హులకు ఉపాధి కల్పించకపోవడానికి గల కారణాలు తెలుసుకొని, స్థానికులకు 75 శాతం ఉద్యోగాల కల్పన జిఒ అమలుచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనకాపల్లిలోని ప్రయివేటు హోటల్‌లో గురువారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టి సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధితో రాష్ట్రం మంచి ర్యాంకులు సాధించిందని తెలిపారు. చోడవరం సుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి, పాయకరావుపేట ఎమ్మెల్యే జి.బాబూరావు, వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎపి ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న వైవి.సుబ్బారెడ్డి

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల వ్యూహాలు!

టిడిపి, జనసేన ఒక కూటమిగా ప్రయత్నాలు తీవ్రం చేస్తుంటే, ఏమి చేసైనా అధికారం నిలబెట్టుకునే ఎత్తుగడలతో అధికార పార్టీ వైసిపి ముందుకెళుతోంది. ఈ పూర్వరంగంలో గెలుపు గుర్రాలను విశాఖ జిల్లా అసెంబ్లీ సెగ్మెంట్లలో నిలిపేందుకు అభ్యర్థులను ఇప్పటికే ఖరారు చేసినట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన వైసిపి నేతలను అమరావతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలిపించుకుని పార్టీ పెద్దల సమక్షంలో పలువురికి టికెట్లు ఎక్కడెక్కడివ్వాలో నిర్ణయాన్ని వెల్లడించినట్లు తాజాగా తెలుస్తోంది.

మారే ముఖాలు కొన్నే...

విశాఖ జిల్లాలో పాత ముఖాల్లో కొన్నిటిని మార్చాలనే అభిప్రాయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, మంత్రివర్గంలో కొంతమంది అభిప్రాయంగా ఉన్నప్పటికీ సిట్టింగులతోనే వెళ్లడం మంచిదనే అభిప్రాయం కూడా గట్టిగానే వినిపించినట్లు తెలుస్తోంది. విశాఖలోని 4 అసెంబ్లీ సెగ్మెంట్లు వైసిపికి కొరకరాని కొయ్యగా నిలుస్తూ వస్తున్నాయి. దక్షిణంలో టిడిపి నుంచి గెలిచిన వాసుపల్లి గణేష్‌కుమార్ వైసిపిలో చేరడంతో ఆయనకే ఈ ఎన్నికల్లోనూ టికెట్ ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్తరంలో కెకె.రాజుకు దాదాపు టికెట్ ఖరారైనట్లే. తూర్పులో గత ఎన్నికల్లో పోటీకి దిగి ఓటమి చెందిన అక్కరమాని విజయనిర్మల ఈ సారి టికెట్ ఆశించినప్పటికీ అధిష్టానం ససేమిరా చెప్పింది. విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఈ దఫా ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్‌పై బరిలోకి దిగనున్నట్లు సమాచారం. అధిష్టానం ఆయన పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. 25ఏళ్లుగా విశాఖ వాసులకు సుపరిచితులైన ప్రస్తుత ఎంపీ అదే ధీమాతో సిట్టింగ్ టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును ఎదుర్కొనడానికి సై అనడం విశేషం. 2024 ఎన్నికల్లో వైసిపి నుంచి విశాఖపట్నం ఎంపీగా ఎవరిని బరిలో ఉంచాలా? అన్న అంశంపై విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి కుటుంబాల నుంచి ఎంపిక చేయాలా? చేస్తే లాభమా? నష్టమా? టిడిపి నుంచి అప్పటికి ఎవరైనా వైసిపిలోకి వచ్చే అవకాశం ఉందా? అనే పరిశీలనలో పడినట్లు తెలుస్తోంది. పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ సారి అడారి కిరణ్‌కుమార్ బరిలోకి దిగేందుకు అధిష్టానం ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. పెందుర్తి అసెంబ్లీ సీటు విషయంలోనూ అదీప్‌రాజుపై స్థానికంగా వ్యతిరేకత ఉండడంతో వైసిపి అధిష్టానం కొంత వెనకడుగు వేసినా సిట్టింగులకే ప్రాధాన్యం అన్న సూత్రం అమలు చేస్తుందా? అన్నది చూడాల్సిందే.

అల్లు అర్జున్‌కు అవార్డు పట్ల గంటా హర్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ప్రముఖ చలనచిత్ర హీరో అల్లు అర్జున్‌కు జాతీయ స్థాయి ఉత్తమ నటుడిగా అవార్డు రావడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మొట్టమొదటిసారిగా తెలుగు ఇండస్ట్రీ నుంచి ఒక హీరోకు జాతీయ స్థాయి నటుడిగా అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. అవార్డు వచ్చినందుకు అల్లు అర్జున్‌కు, ఆయన తండ్రి అల్లు అరవింద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

9న ఎయు స్నాతకోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం 87, 88, 89, 90 సంయుక్త స్నాతకోత్సవాన్ని సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఎయు కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో సెప్టెంబర్ 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవంలో పాల్గొనేవారు 1.30 గంటలలోపు తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు.

పశ్చిమ బెంగాల్ బాలిక మృతి కేసు దర్యాప్తు వేగవంతం

సిపి త్రివిక్రమ వర్మ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 14వ తేదీ రాత్రి సాధన హాస్టల్ మేడపై నుంచి పడి 16వ తేదీన కేర్ ఆసుపత్రిలో మృతి చెందిన పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాకు చెందిన రీతి సాహ (17) కేసులో దర్యాప్తు వేగవంతం చేశామని విశాఖ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రీతి సాహ కేసులో కుటుంబ సభ్యులు బైజ్యూస్ సంస్థపై ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలూ లభించలేదన్నారు. రీతిసాహ ఈ నెల 14వ తేది రాత్రి 10:30 గంటల సమయంలో హాస్టల్ మూడో ఫ్లోర్ నుంచి కింద పడిపోయి తీవ్ర గాయాలపాలైందని, ఆమెను వెంటనే హాస్టల్ సిబ్బంది వెంకటరమణ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అనంతరం 15వ తేదీ మధ్యాహ్నం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన ఆమె తల్లిదండ్రులు ఆమెను కేర్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ 16న మధ్యాహ్నం మృతి చెందినట్లు వివరించారు. 16వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు కుమార్తె మృతిపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని, ఫిర్యాదులో బైజ్యూస్ సంస్థ హత్యాయత్నం చేసినట్టు పేర్కొన్నారని తెలిపారు. ఈ కేసును డిసిపి-1 ఆధ్వర్యాన ఈస్ట్, ద్వారక ఎసిపిలు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే సంఘటనా స్థలం వద్ద గల సీసీ కెమెరాల పుటేజీ పరిశీలించామని, ఆమె హత్యకు గురైనట్టుకానీ, మరే ఇతర కారణాలుకానీ కనబడలేదని వివరించారు. ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని, దానిపై దర్యాప్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. బాలిక మృతిపై అనుమానాలు రావడంతో ఆమె హాస్టల్ గదిలోని ఇతర సభ్యులు, హాస్టల్ వార్డెన్‌తో నేరుగా తానే మాట్లాడానని కమిషనర్ తెలిపారు. మృతిపై అనుమానానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. బాలిక తల్లిదండ్రులు బెంగాల్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారని, కోర్టు ఆదేశాల మేరకు అడ్వకేట్ కమిషనర్‌కు సిసి పుటేజీ, మెడికల్ రిపోర్టులను అందించామని తెలిపారు. ఇప్పటికే తాను బాలిక తండ్రితో 2 సార్లు మాట్లాడానని, ఈ కేసులో దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని స్పష్టంచేశారు. దర్యాప్తులో పోలీస్ శాఖపై వచ్చిన ఆరోపణలపై మీడియా అడిగిన ప్రశ్నలను ఆయన తోసిపుచ్చారు.

నగర కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమవర్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఈ.నరసింహారావును హార్బర్ లా అండ్ ఆర్డర్, సిఎంఎస్ స్టేషన్‌కు, విశాఖపట్నం సిటీ విఆర్‌లో పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావును పెందుర్తి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు, జి.శ్రీనివాసరావురను హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్ స్టేషన్‌కు, జి.అప్పారావును సిసిఎస్‌కు, ఎస్.విజయ్‌కుమార్‌ను నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌కు, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాసరావును సిటీ విఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్థాయీ సంఘం సమావేశంలో అంశాలన్నీ ఆమోదం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 30 అంశాలతో పాటు 3 టేబుల్ అజెండాలను పొందుపరిచారని, అన్ని అంశాలను సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చెప్పారు. ఇంజినీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ.333.51 లక్షల పనులకు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ.140 లక్షలు ఆమోదం తెలిపారని, రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపులు, ఉద్యోగుల సర్వీస్‌కు సంబంధించిన అంశాలతో పాటు ఇతర అంశాలను ఆమోదించారన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జెడి అమృత్ విజయ్ భారతి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, కార్యనిర్వాహక ఇంజినీర్లు పాల్గొన్నారు.

10 మిలియన్ల విక్రేతల డిజిటలైజ్ మీషో లక్ష్యం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ కామర్స్‌ను చేరవేయాలనే లక్ష్యంతో, ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో 2027 నాటికి 10 మిలియన్ల చిన్న వ్యాపారాలను ఆన్‌బోర్డ్ చేయడం లక్ష్యాన్ని ప్రకటించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు నగరంలోని పార్క్ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. మీషో ప్రస్తుత విక్రయదారుల సంఖ్య 1.3 మిలియన్లుగా ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. డిజిటల్ వాణిజ్య రంగాన్ని స్వీకరించడానికి రూ.40 లక్షల కంటే తక్కువ వార్షిక టర్నోవర్‌తో చిన్న, మధ్యస్థ, స్థానిక సంస్థలకు ఏకకాలంలో కొత్త అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. వార్షిక టర్నోవర్ రూ.40 లక్షల కంటే తక్కువ ఉన్న వ్యాపారాల ఆన్‌లైన్ విక్రయాల కోసం తప్పనిసరి జిఎస్‌టి ఆవశ్యకతను సడలించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ చొరవ కూడా సరితూగుతుందని వెల్లడించారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT :: VIZIANAGARAM
E.P No: 104/2018 in O.S.No: 308/2008

Between:
Kapil Chit Funds Private Limited, Represented by its Asst. Manager, Vizianagaram.
... Petitioner /Dhr
And
Tamada Raj Chirajeevi Varma & others
... Respondents/ Jdrs

To:
Jdr2:
Dhakala Dhananjaneyulu, S/o Kalidas, W/as Techincian, Traffic Department, Steel Plant, Visakhapatnam.

Please take Notice That The above named Petitioner /Dhr Filed the above Petition against you, and the matter coming for your appearance and stands posted to **11-09-2023,** on that day your personally or through advocate attend before the Honorable Senior Civil Judge Court at Vizianagaram at about 10.30 AM filing which the Hon'ble court decided under the court of Law.

Sri. D.RAMA RAO,
Advocate,
Vizianagaram.

అర్చకుడు అప్పాజీ మృతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : హోటల్ దసపల్లా సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు బాదంపూడి రమేష్ అప్పాజీ (53) గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. అప్పాజీ మృతి వార్త తెలియడంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష ఆయన గృహానికి వెళ్లి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు జరిగాయి. అర్చక సంఘంలో కీలకపాత్ర వహిస్తున్న అప్పాజీ మృతి తీరని లోటని అర్చక సంఘం నేతలు అయిలూరి శ్రీనివాస దీక్షితులు, కొత్తలంక సత్యనారాయణ పేర్కొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 295/2022, O.S. 260/2022

Between:
కనకాల సుభ సూరి వెంకటేష్ ...పిటీషనరు
మరియు
1) గంధవరపు సత్యవేణి, W/o. (లేటు) కృష్ణ, డో.నెం. 28-19-24, రజక వీధి, కనితి (R.H.C.), వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం.
2) గంధవరపు తరుణ్ కుమార్, S/o. (లేటు) కృష్ణ, డో.నెం. 28-19-24, రజక వీధి, కనితి (R.H.C.), వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం. ...రెస్పాండెంట్స్

పై నెంబరు I.A. 295/2022 రెస్పాండెంట్‌కు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తెలిసి ఉండి ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుచున్నారు. రెస్పాండెంట్‌కు నోటీసులు అమలు జరుపు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 26-9-2023 తేదీనకు** వాయిదా వేసియున్నారు. కాబట్టి సదరు రెస్పాండెంట్స్ ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టువారు వేసిన **ది. 26-9-2023 తేదీన** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి గ్వారా గానీ పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు తీర్పు నిర్ణయించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్, అడ్వకేట్
రామచంద్రపురం.
రామచంద్రపురం
ది.24-8-2023 సెల్: 94408 86797

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 260/2022

Between:
కనకాల సుభ సూరి వెంకటేష్ ...వాది
మరియు
1) గంధవరపు సత్యవేణి, W/o. (లేటు) కృష్ణ, డో.నెం. 28-19-24, రజక వీధి, కనితి (R.H.C.), వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం.
2) గంధవరపు తరుణ్ కుమార్, S/o. (లేటు) కృష్ణ, డో.నెం. 28-19-24, రజక వీధి, కనితి (R.H.C.), వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం. ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను తెలిసి ఉండి ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుచున్నారు. ప్రతివాదులకు సమన్లు అమలు జరుపు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 26-9-2023 తేదీనకు** వాయిదా వేసియున్నారు. కాబట్టి సదరు ప్రతివాదులకు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టువారు వేసిన **ది. 26-9-2023 తేదీన** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి గ్వారా గానీ పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు తీర్పు నిర్ణయించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్, అడ్వకేట్
రామచంద్రపురం.
రామచంద్రపురం
ది.24-8-2023 సెల్: 94408 86797

IN THE HONOURABLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 267/2023 in A S. 188/2016

Between :
Verupanda Sita Maha Laxmi (Died) and Others ... Petitioners / Appellants
And
Verupanda Sita Ramaswamy and others ... Respondents

Notice to Respondent No. 14

To
Verupanda Sandeep Rath, S/o late Verupanda Krishnam Murthy, Hindu aged 35 years, residing at Thota Veedhi, Bheemunipatnam, Visakhapatnam District

Please take notice that the petitioners/appellants filed above IA to set aside the dismissal order dt. 03-01-2023 passed against the respondent no.14 and restore the appeal on file and the same is posted for your appearance in the above named court on 04-09-2023 at 10-30 A.M. inperson or through a Pleader dully instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be determined in your absence
//BY ORDER OF THE HONOURABLE COURT//

Visakhapatnam
21-08-2023
SRI. M.S.GOUTAM
T.MAHESWRA RAO
Advocates, Visakhaptnam
9949387480, 9441517059

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 118/2020 I.A. 266/2020

వాది : యల్లపు శేషుబాబు
ప్రతివాది : అవధూతల శ్రీనివాసరావు
ప్రతివాది/రెస్పాన్డెంటు :-
అవధూతల శ్రీనివాసరావు తండ్రి రాజారావు, డోర్ నెం. 152, నాగేంద్ర కాలనీ, యలమంచిలి, యలమంచిలి మునిసిపాలిటి, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు ప్రతివాది/రెస్పాన్డెంటుకు పలు పర్యాయములు కోర్టు ద్వారా, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా దావా సమను, నోటీసులు పంపించిననూ సదరు సమను. నోటీసులు సర్వ్ కానందున పేపర్ పబ్లికేషన్ మూలముగా ప్రతివాది రెస్పాన్డెంటుకు సమను సర్వ్ చేయుటలో ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు వుంటే **తేది 26-9-2023న ఉదయం 10-30 గంటలకు** స్వయంగా గాని, లాయరుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ యొక్క ఆక్షేపణలు తెలియజేయ వలెను. లేని యెడల తమ పరోక్షమున తీర్మాణము చేయడ మగును.

యలమంచిలి,
తేది:23.8.2023
D.S.N.RAJU,
ADVOCATE,
YELLAMANCHILI.

IN THE HON'BLE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE, AT: VISAKHAPATNAM
M.O.P.No. 708 / 2019

Between:
Pathivada Krishnaveni **...Petitioner**
And: Venkata Surappanna & 2 Others **...Respondents**

NOTICE

To,
R-1 & 2:
1. Venkata Surapanna,
S/o. Naraana, Hindu, aged 27 years, R/o. Savaravilli Village, Bhogapuram Mandal, Vizianagaram District-535216 (The Driver of the Lorry Bearing No. AP 31 TU 5186)
2. Debendranath Sahu,
S/o. Neelakanta Sahu, R/o. D.No.16-61, Chinna Gantyada, Gajuwaka, Visakhapatnam. (The Driver of the Lorry Bearing No. AP 31 TU 5186)

Please take notice that the above named petitioner have instituted the above petition against you for compensation with interest and costs. You are hereby summonrd to appear before the court in person or through advocate duly instrcted and able to answer all material questions relating to the above petition **on 04-09-23 at 10-30 A.M.** in default of your appearance on that day, the matter will be heard and decided in your absence.

(By Order of the Honourable Court of the XI Additional District Judge, at Visakhapatnam.

BETINA SRINIVAS, ADVOCATE
ANAKAPALLE.

లావీ స్పోర్ట్ ప్రచారకర్తగా రణవీర్‌సింగ్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : లావీ స్పోర్ట్ బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ రణవీర్ సింగ్‌ను నియమించినట్లు లావీ స్పోర్ట్ వ్యవస్థాపకుడు ఆయుష్ టైన్‌వాలా చెప్పారు. గురువారం సిరిపురంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్టైల్‌ను కోరుకునే నేటి యువత క్రీడాశరాలను తీర్చడంలో లావీ స్పోర్ట్ నిబద్ధతను సూపర్‌స్టార్ రణవీర్‌తో అనుబంధం సూచిస్తుందన్నారు. చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడం, బ్రాండ్ ప్రాథమిక సూత్రంపై నిర్మితమైన లావీ స్పోర్ట్ మన్నిక, శైలి, మెరుగైన భద్రతను వినియోగదారులకు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు సమకాలీన, బహుముఖ, నవతరం ఉత్పత్తుల విస్తృత శ్రేణితో కూడిన లావీ స్పోర్ట్ బ్రాండ్ బ్యాక్‌ప్యాక్‌లు, డఫెల్ బ్యాగ్‌లు, ల్యాప్‌టాప్ బ్యాగ్‌లు, వాలెట్‌లు మొదలైన వివిధ రకాల ఉత్పత్తులను వినియోగించుకోవాలని కోరారు.

విశాఖ మార్కెట్‌లోకి అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125 స్కూటర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇటాలియన్ పియాజియో గ్రూప్ 100 శాతం అనుబంధ సంస్థ ఐకానిక్ వెస్పా, స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లగ్జరీ పోర్ట్‌ఫోలియోకు ఆసక్తికరమైన జోడింపు చేస్తూ అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125ను గురువారం విశాఖ నగర మార్కెట్‌లో విడుదల చేసింది. నాలుగు విభిన్న రంగులలో, అద్భుతమైన యాక్సలరేషన్, అసాధారణమైన ఐ-గెట్ ఇంజిన్ కలిగిన ఈ కొత్త అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125సిసి, స్కూటర్, 3వాల్వ్, 4స్ట్రోక్ ఇంజిన్‌తో వస్తుందన్నారు. అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125 నూతన వాహనం రూ.1,07,999 ఎక్స్-షోరూమ్ ధరలో లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

నేత్ర పరీక్షలు చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జెడ్‌పి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు గురువారం ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. మోషన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్, పెదవాల్తేరు విశాఖ హాస్పిటల్ ట్రస్ట్ సహకారంతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 212 మందికి కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. హెచ్‌ఎం రోజామణి, జోనల్ కో ఆర్డినేటర్ ఎంవి సత్యసాయి కుమార్, వంశీకృష్ణ పాల్గొన్నారు

మాజీ సైనికునికి పరామర్శ

ప్రజాశక్తి -తగరపువలస :దాడిలో తీవ్ర గాయాలకు గురై సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పద్మనాభం మండలానికి చెందిన మాజీ సైనికుడు ఎం ఆదినారాయణను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, ఇఎన్‌ఎస్ చంద్రరావు, బివి కృష్ణయ్య తదితరులు గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ సైనికుడిపై భౌతిక దాడిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు నవిరి రాజు, గుడివాడ కిరణ్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు విల్సన్‌పేట వద్ద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరరావు, వైసిపి వార్డు అధ్యక్షులు ఎస్ ప్రసన్న కుమార్, నేతలు పందిరి విజయ్, జి ఈశ్వరరావు, ఎ మోహనరావు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది దిలీప్ కుమార్, గుర్నాథరావు, భార్గవి పాల్గొన్నారు

పూల ధరలకు రెక్కలు

పోటీ పడిన పూజా సామగ్రి, పండ్ల రేట్లు

శ్రావణశుక్రవారం, వరలక్ష్మి వ్రత ప్రభావం

మహిళలతో కిటకిటలాడిన మార్కెట్లు

వేములవలసలోని పూల మార్కెట్

ప్రజాశక్తి -ఆనందపురం: శ్రావణమాసం, రెండవ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం పర్వదినం కావడంతో ఆనందపురం పూల మార్కెట్ మహిళలతో కిక్కిరిసిపోయింది. పూజాసామగ్రి ధరలు ఆకాశాన్నంటగా, పువ్వుల ధరలకు అమాంతంగా రెక్కలు వచ్చేశాయి, సామాన్యభక్తులు కొనుక్కోలేనంత భారీస్థాయికి పూలరేట్లు పెరిగిపోయాయి. దీంతో పూజకు సరిపడా కొద్దిపాటి పూలతో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొంది.

ఆనందపురం జంక్షన్ వేములవలస వద్ద మహాత్మాగాంధీ మార్కెట్‌లో పూలకు ఒక ప్రత్యేకత ఉంది. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు విశాఖ నగరవాసులు పండుగలు, ఫంక్షన్లు, ఇతర ఏ అవసరమైనాపూల కోసం నేరుగా ఈ మార్కెట్‌కు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళతారు. అయితే ప్రస్తుతం శ్రావణమాస పూజలకు పూల అవసరం ఎక్కువ కావడంతో వాటి డిమాండ్‌కు తగ్గట్టుగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నిన్నమొన్నటి వరకు వందల్లో ఉన్న కిలో పూల ధరలు, ఇపుడు దాదాపు పదిరెట్లు దాకా పెరిగి, వేలకు చేరాయి. కిలో కనకాంబరాలు రూ.3వేలు, మల్లెపువ్వులు కిలో రూ.రెండు వేలు, జాజులు కిలో రూ.1500, చామంతి పూలు, గులాబీలు కిలో రూ.500 పైబడే పలుకుతోంది. సాధారణ రోజుల్లో కనకంబరాలు కిలో రూ.500, మల్లెలు రూ.400, చామంతి రూ.150, గులాబీలు రూ.వందకు అటూఇటుగా ఉండేవి.

ఆనందపురం మార్కెట్లో 40 పూల దుకాణాలు ఉండగా, వీరికి బెంగళూరు, కలకత్తా, రాజమండ్రి తదితర ప్రాంతాల నుండి పూలు వస్తుంటాయి. మామూలు రోజుల్లోనే లక్షల్లో జరిగే పూల వ్యాపారం, ప్రస్తుతం శ్రావణంలోరూ.కోట్లకు చేరింది. ప్రజలు అవసరాలను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేసి సొమ్ము చేసుకుంటున్నారని సామాన్యులు, భక్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం అధికమొత్తంలో పూల వ్యాపారం సాగే ఆనందపురం మార్కెట్‌లో ధరల స్థిరీకరణ, నియంత్రణపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

సీతమ్మధార : శ్రావణమాసం రెండో శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని గురువారం సీతమ్మధార రైతుబజార్ వినియోగదారులతో కిటకిటలాడింది.పూజాసామగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా పూలు, పండ్ల ధరలు ఐదారు రెట్లు పెంచేయడంతో కొనేందుకు సామాన్యప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వచ్చింది. అయితే అవసరం కావడంతో అనేకమంది పూజకు సరిపడా కొనుగోలు చేసి అయిందనిపించారు.

అప్పన్నను దర్శించిన పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎమ్‌డి, సిఇఒ మనీ ముఖాళీ, చీఫ్ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ అధికారి సత్యేంద్ర విక్రమ్‌సింగ్ స్వామిని వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు.కప్ప స్తంభాన్ని ఆలింగనం, బేడా మండపం ప్రదక్షిణ, స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, అధికారులు స్వామి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహూకరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి -ఉక్కునగరం : కూర్మన్నపాలెం ఉడా ఫేజ్-6 రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. రెండేళ్ల కాలపరిమితితో ఎన్నికైన కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా దామా సుబ్బారావు, ఎ.మురళీధర్‌రెడ్డి, అధ్యక్షునిగా జి.మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులుగా ఎస్. వెంకటరావు, బి.బాబూనాయక్, ప్రధాన కార్యదర్శిగా గుడ్ల కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎంవి.రమణ, ఎస్.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా వివి.రామరాజు, కె.రవికుమార్, ఆర్. శ్రీనివాస్, వై. నాగేశ్వరరావు, ఎ. సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు.

సంక్షేమ హాస్టళ్ల భవనాలను పునర్నిర్మించాలి

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి, తగరపువలసల్లోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భవనాలకు తక్షణ మరమ్మతులు, ఆ తర్వాత శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మాణం చేపట్టాలని జనసేన భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జివిఎంసి 1,3 వార్డుల పరిధిలోని హాస్టళ్లను గురువారం సందర్శించారు. శిథిలావస్థకు చేరిన గదులను, వినియోగంలో లేని స్నానపు గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఇంటర్, ఆపై ఉన్నత చదువులకు వచ్చిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు కేటాయించిన హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. శిథిలమైన హాస్టల్ గదుల్లో ఏ క్షణాన ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని, ఎమ్మెల్యే

హాస్టల్ భవనాలను పరిశీలిస్తున్న జనసేన నేతలు

స్పందించి, తక్షణమే హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జన సేన నాయకులు ఇఎన్ఎస్ చంద్రరావు, బివి కష్ణయ్య, నవిరి రాజు, గుడివాడ కిరణ్, రామోజీ, సతీష్, శంకరరెడ్డి, దివాకర్, ఎరుసుసూరి రెడ్డి నానాజీ, సురేష్ పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

వృద్ధుని హత్య కేసులో నిందితునికి యావజ్జీవ ఖైదు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : వృద్ధుని హత్య కేసులో నిందితుడినిగా ఉన్న అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యాన్‌కు యావజ్జీవశిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జిల్లా నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి యం శ్రీహరి గురువారం గురువారం తీర్పు వెల్లడించారు. జీవితఖైదుతోపాటు రూ.వెయ్యి జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నూర్ మహమ్మద్ అందించిన వివరాలివి.

అక్కయ్యపాలెంలోని అబీద్‌నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మ్యాన్‌గా పనిచేసిన బెవరా బంగారు నాయుడు, అదే అపార్ట్‌మెంట్‌లో జ్యోతిష్యం చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రకాష్‌దాస్ అనే వృద్ధుడిని హతమార్చాడు. 2013 ఆగస్టు19న గాజువాకలో ఉన్న హతుడు ప్రకాష్‌దాస్ కుమార్తె తన తండ్రికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో వెంటనే అక్కయ్యపాలెం వచ్చి వాకబు చేసింది. అబీద్‌నగర్ కాలువలో తండ్రి విగతజీవిగా పడిఉండడాన్ని తెలుసుకుని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతకుముందే ప్రకాష్‌దాస్‌తో నిందితుడు బంగారునాయుడు గొడవ పడిన విషయాన్ని పోలీసులకు చెప్పింది. దర్యాప్తు అనంతరం పోలీసు అభియోగాలు దాఖలు చేయగా, వాదనలు విన్న న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా పోలీసుల దర్యాప్తులో హతునికి సంబంధించిన 23 బంగారు ఉంగరాలు, ఒక బంగారు చైన్‌ను నిందితుడు దొంగలించినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది.

పాముకాటుతో యువకుని మృతి

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మండలంలోని మూలపేట గ్రామానికి చెందిన మొల్లేటి శంకర్ గణేష్ (21) పాము కాటుకు గురై మృతి చెందారు. స్థానిక ఎస్సై మహమ్మద్ అలీ వివరాల ప్రకారం... శంకర్ గణేష్ బుధవారం రాత్రి పొలంలోకి వెళ్లి తిరిగి వస్తుండగా అత్యంత విషపూరితమైన సర్పం అతని శరీరంపై ఐదు చోట్ల కాటు వేసింది. దీంతో శంకర్ గణేష్ అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోపణలన్నీ అవాస్తవాలు

ప్రజాశక్తి -పద్మనాభం: మాజీ సైనికుడు ఆదినారాయణపై హత్యాయత్నం నేరంలో తనకు ఎటువంటి సంబంధం లేదని స్థానిక సర్పంచ్ సూరమ్మ తనయుడు కోన రమణ గురువారం స్పష్టం చేశారు. ఘటన జరిగిన రోజున రాత్రి పది గంటలు దాటే వరకు సమగ్ర భూసర్వే విషయమై విఆర్‌ఒ శామ్యూల్ వద్ద ఉన్నానన్నారు. తన తల్లి సర్పంచ్ కావడంతో ప్రభుత్వ భూములను కాజేస్తున్నానని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయని, అవన్నీ అవాస్తవాలన్నారు. ఇక మాజీ సైనికుడు ఆదినారాయణకు భూవిక్రయాలకు సంబంధించి సిర్లపేటకు చెందిన వ్యక్తులతో లావాదేవీలు ఉన్నాయని, అలాగే ఒకరిద్దరి వద్ద సొమ్ములు తీసుకుని భూమి రిజిస్ట్రేషన్ చేయించలేదనే ఆరోపణలున్నాయన్నారు. ఈ ఘటనకు అవే కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఫోన్‌కాల్‌డేటా, ఇతరత్రా ఏ ఆధారాలైనా పరిశీలించుకోవచ్చన్నారు. తన రాజకీయ ఎదుగుదల ను చూసి ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు.

యువగళం పాదయాత్రలో సదానంద

ప్రజాశక్తి -తగరపువలస: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో జివిఎంసి ఒకటో వార్డు తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద గురువారం పాల్గొన్నారు. గన్నవరం మల్లవల్లి గ్రామం వద్ద లోకేష్‌తో కలిసి పాదయాత్రలో భాగంగా నడిచి, సంఘీభావాన్ని ప్రకటించారు.

ఘనంగా సతీష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ జన్మదిన వేడుకలను అతని కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సతీష్‌కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సతీష్, అతని నుంచి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. తన జన్మదిన వేడుకలకు వచ్చి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ సతీష్ ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తర నియోజకవర్గ సమస్యలపై వినతి

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న కెకె రాజు

ప్రజాశక్తి - కలెక్టరేట్/సీతమ్మధార :ఉత్తర నియోజక వర్గంలో అభివృద్ధి పనులు, సమస్యలపై ఆ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు గురువారం జిల్లా కలెక్టర్ మల్లికార్జునను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ పరిధిలో ధర్మానగర్ స్థలాల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించాలని, రోడ్ల నిర్మాణం, జోగారావు నగర్‌లో పేదలకు, బర్మా కాలనీలో కాందిశీకులకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని, ధర్మానగర్, మద్రిపాలెంలో రైల్వే భూసమస్య పరిష్కరించాలని, కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ భవనాలకు సంబంధించి టెండర్లు పిలిచినవి, టెండర్లు దశలో వున్నవి త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రంలో కెకె.రాజు కోరారు.

చంద్రయాన్ విజయంపై హర్షం

చంద్రయాన్ ఆకృతిలో విద్యార్థులు .. ప్రియదర్శిని విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి -గాజువాక :చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమై విక్రమ్ ల్యాండర్ చంద్రునిదక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావడంపై ఆనందం వ్యక్తంచేస్తూ ప్రియదర్శని హైస్కూల్ విద్యార్థులు, గురువారం రామచంద్రనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ వి. రామారావు మాట్లాడుతూ, ఇస్రో శాస్త్రవేత్తల స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతికి సముద్ర వాణిజ్యం దోహదం

గీతం సదస్సులో కమాండోర్ శ్రీకాంత్

శ్రీకాంత్‌ను అభినందిస్తున్న ప్రొఫెసర్ అనితారావు

ప్రజాశక్తి- మధురవాడ : దేశఆర్థిక ప్రగతికి భద్రతతో కూడిన సముద్ర వాణిజ్యం దోహదపడుతుందని నౌకాదళ విశ్రాంత అధికారి కమాండోర్ కె.శ్రీకాంత్ అన్నారు. దేశంలోని 7516.6 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో, ఇతర దేశాలతో సంబంధాలను మెరుగు పరుచుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు అధ్యక్షతన 'భారతదేశ మారీటైమ్ చరిత్ర, అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రపంచంలో 95 శాతం వాణిజ్యం సముద్రాల ద్వారానే జరుగుతోందని..భారతీయ సముద్ర ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 36 దేశాలు వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలలో ఆర్థిక సంక్షోభాలకు ఒక్కోసారి సముద్ర వాణిజ్యంలో నష్టాలు కారణమౌతున్నాయన్నారు. దేశభద్రతను కాపాడు కుంటూనే, ఆర్థిక అవసరాలకు తగిన విధంగా సముద్ర వాణిజ్య రంగాన్ని ప్రోత్సహించడంలో భారత నౌకాదళం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. అయితే అంతర్జాతీయ చట్టాలపై అవగాహన ఇంకా పెరగాల్సి ఉందన్నారు. న్యాయ విద్యను అభ్యసించే యువత వీటిపై పట్టు సాధించాలని సూచించారు.

ప్రజా సహకారంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ

రహదారి భద్రతపై గీతంలో సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న డిటిసి రాజారత్నం

ప్రజాశక్తి- మధురవాడ : మితిమీరిన రోడ్డు ప్రమాదాలు సామాజిక సమస్యగా మారాయని, అందరి సహకారంతోనే వీటిని తగ్గించవచ్చునని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డాక్టర్ జిసి.రాజారత్నం అన్నారు. గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో, డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రత సదస్సులో రాజారత్నం మాట్లాడుతూ ఏటా రోడ్డు ప్రమాదాల్లో 1.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోతుండగా, 4.5 లక్షల మంది క్షతగాత్రులౌతున్నారన్నారు. రహదారి భద్రతకు ప్రభుత్వాలు ఏటా రూ.1.5లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా, ప్రజాసహకారం లేనందువల్లే ప్రమాదాలు కొనసాగుతున్నాయన్నారు. మితిమీరిన వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరగడానికి కారణమన్నారు. కార్యక్రమంలో మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు కారణాలను, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్షంషుద్దీన్, సెక్యూరిటీ ఆఫీసర్ రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారి నిబంధనలు పాటిస్తామని, హెల్మెట్ ధరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందినవారికి నివాళులర్పించారు.

హిందీ భాష ప్రచారంలో కృషికి అభినందన

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న వాల్తేర్ డిఆర్ఎం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేర్ డివిజన్ అధికారిక పనులు, ఇతర రంగాల్లో రాజభాష హిందీ ప్రచారంలో చేస్తున్న కృషిని అభినందిస్తూ కమిటీ కన్వీనర్ రంజన్‌బెన్ భట్ డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్‌కు ప్రశంసా పత్రాన్ని అందించారు. గురువారం పార్లమెంటరీ అధికార భాషా కమిటీ రెండవ సమావేశం వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో నిర్వహించారు. మంత్రిత్వశాఖ సీనియర్ అధికారుల సమక్షంలో వాల్తేరు డివిజన్‌లో జరుగుతున్న అధికార భాష (హిందీ) పనులను అధికార భాషపై పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా . అధికారిక భాషా నిబంధనల ప్రకారం ఇంకా శిక్షణ పొందని మరింత మంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని కమిటీ సూచించింది. సమావేశంలో ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, రాజభాష అధికారి (ఈస్ట్‌కోస్ట్ రైల్వే) యెలీనా పాండా, రాజభాష (వాల్తేర్ ఇంచార్జ్) ఎ.వెంకటేశ్వరరావు, రాజభాషకు చెందిన ఇతర రైల్వే సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభుని ఘాట్‌రోడ్డు పరిశీలన

ఘాట్ రోడ్ పరిశీలనకు వచ్చిన టిటిడి బృందం

ప్రజాశక్తి -పద్మనాభం: పద్మనాభం అనంతపద్మనాభ స్వామి కొండ ఘాట్ రోడ్డును తిరుమల తిరుపతి దేవస్థానం బృందం గురువారం పరిశీలించింది. సర్వేనెంబర్ మూడులో మూడు కిలోమీటర్ల అనంత పద్మనాభస్వామి కొండపైకి ఘాట్ రోడ్డు అధ్వాన్నస్థితిని పరిశీలించారు. ఆలయ నిర్వహణ, ఆదాయ వ్యయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అనంతపద్మనాభుని నిత్యపూజలకు అవసరమైన సామగ్రిని సింహాచలం దేవస్థానం సమకూర్చేదని, ఇపుడు ఎనిమిది నెలలుగా పంపించడం లేదనిటిటిడి బృందానికి ఆలయ ఇఒ నానాజీబాబు వివరించారు. పద్మనాభుని కొండఘాట్‌రోడ్డు అధ్వాన్నస్థితిపై టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం క్లస్టర్ సూపరింటెండెంట్ ఎస్.కె చంద్రమౌళీశ్వర శర్మ,స్థానిక ఎంపిపి రాంబాబు ద్వారా అప్పట్లో టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దృష్టికి తేగా, ఆయన స్పందించి పరిశీలనకు ఆదేశించారన్నారు. ఈ మేరకు ఘాట్‌రోడ్డు పరిస్థితి, అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టిటిడికి నివేదిస్తామని బృందం ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి చల్లా సత్యనారాయణ, పి ఉమామహేశ్వరరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండయ్యవలస సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ వరలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న యూత్

ప్రజాశక్తి-ఉక్కునగరం: అగనంపూడి పునరావాసకాలనీ కొండయ్యవలస సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు85వ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి అన్నారు. గురువారం స్టీల్‌ప్లాంట్ సిఎస్ఆర్ పార్కులో హైమాస్ట్ లైట్లు, రచ్చబండను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదర్శ హనుమాన్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో ఇల్లపు వరలక్ష్మి ప్రసాదులను, రచ్చబండ నిర్మాణ దాతలను సన్మానించారు. పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మికి యూత్ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వరలక్ష్మి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. కొత్త విద్యుత్తు కాంట్రాక్టర్‌ను నియమించ చామని, అన్ని సచివాలయాల పరిధిలో కొత్తగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. కొండయ్య వలసలో తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. మరిడిమాంబ ఆలయ కమిటీ అధ్యక్షులు బలిరెడ్డి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లాపు ప్రసాద్, ఎడిసి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, మరిడిమాంబ ఆలయ కమిటీ ప్రతినిధులు పిల్లా రవి, బుదిరెడ్డి అప్పారావు, గ్రామ పెద్దలు ఐఆర్‌సి హెచ్‌అప్పారావు, విందుల వెంకటరమణ, విందుల వరహాలు, సాయన సన్యాసిరావు, కొలిపాక అప్పారావు, వడ్డాది శ్రీను, బండారు చందు, రమేష్, సచివాలయం కన్వీనర్ పిల్లా సురేష్, బల్ల పైడిరాజు, దాసరి సత్యవేణి, శ్రీ ఆదర్శ హనుమాన్ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలని

ఇపిఎఫ్ పెన్షనర్ల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఇపిఎఫ్ పెన్షనర్లు

ప్రజాశక్తి -గాజువాక : తమకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇపిఎఫ్ 95 పెన్షనర్లు గురువారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమకు నెలకు రూ.రెండు వేలు నుంచి రూ.మూడు వేలు లోపే పెన్షన్ వస్తుందని, దాంతో కుటుంబపోషణ, ఇతర అవసరాలకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెన్షన్ వస్తుందన్న కారణంతో తమకు రేషన్‌కార్డులు ఇవ్వడం లేదన్నారు. తమ ఆర్థికపరిస్థితిని దృష్టిలోపెట్టుకుని రేషన్‌కార్డుల మంజూరుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఎమ్మెల్యేను కలిసి విన్నవించిన వారిలో యూనియన్ నేతలు దీనబంధు, కవిత అప్పలరాజు, పెట్ల గురునాథరావు ఉన్నారు.

రోగులకు ఉచిత కంటి పరీక్షలు

మందులు అందజేస్తున్న కార్పొరేటర్ నరసింహపాత్రుడు

ప్రజాశక్తి -గాజువాక : 65వ వార్డు అశోక్‌నగర్ సామాజిక భవనంలో బెస్ట్‌విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సమస్య వస్తే వెంటనే వైద్యసేవలు పొందాలన్నారు. పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. శిబిరంలో డాక్టర్ పావని వాడపల్లి పాల్గొని పలువురికి కంటిపరీక్షలు చేశారు. అవసరమైన వారికి వార్డు కార్పొరేటర్ నరసింహపాత్రుడు ఉచిత మందులను అందజేశారు..కార్యక్రమంలో స్థానిక నేతలు మద్దాల అప్పారావు, లోకనాథం, నాగిశెట్టి శ్రీనివాస్, సంజీవరావు, గౌరి శంకర్, యడ్ల లక్ష్మీ, అమ్మాజీ, మార్కెటింగ్ హెడ్ వర్మ పాల్గొన్నారు

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యం

మాట్లాడుతున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి -ములగాడ : వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కన్వీనర్లు, గృహ సారథులు పనిచేయాలని వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ బోగవల్లి నాగభూషణం అన్నారు. గురువారం జివిఎంసి 40వ వార్డు పరిధిలోని సచివాలయాల కన్వీనర్లు గుండపు అశోక్, దండి శ్యామ్, పెంట్ల బాలకృష్ణ, మీసాల సత్యనారాయణ, శరగడం గంగరాజు నేతృత్వంలో కన్వీనర్లు, గృహ సారథులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కన్వీనర్లు, గృహసారథులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించారన్నారు.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజాసమస్య పరిష్కారానికి చొరవ చూపడం ద్వారా రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి బాటలు వేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనందరావు విజయమే లక్ష్యం కావాలన్నారు.వార్డు అధ్యక్షులు వరపల మహేష్, గంటా వర్మ పాల్గొన్నారు.

జివిఎంసి కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి -అనకాపల్లి

జీవీఎంసీ పరిధిలోని పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, నీటి సరఫరా, యూజిడి, పార్కులు ఇతర అన్ని సెక్షన్ల కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో గురువారం అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జోనల్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ సమస్యలకు కారణమైన ఆప్కాస్‌ను వెంటనే రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును పర్మెనెంటు ఉద్యోగులకు కొనసాగించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 చెల్లించాలని, డ్రైవర్లు, మలేరియా, కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్సులు చెల్లించాలని, రిటైర్డ్ కార్మికులకు రిటైరమెంట్ బెనిఫిట్, గ్రాట్యూటీ చెల్లించాలని, చనిపోయిన లేదా రిటైర్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. పర్మనెంట్ ఉద్యోగుల సరెండర్ లీవ్ పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని, డైలీ వేజ్ కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని, కాంటాక్ట్ కార్మికులకు 15 రోజుల లీవును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొమ్మల రాము, నిమ్మకాయల అజయ్, సోమాదుల వాసు, ఎస్ నూకరాజు, శేఖర్, అమ్మాజీ, శ్రీనివాసరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ నేత గంటా శ్రీరామ్

వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

అదనపు బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - అనకాపల్లి, యలమంచిలి

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని, హాస్టళ్ల వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎన్.రమణ, సంయుక్త కార్యదర్శి గొర్లి తరుణ్ మాట్లాడుతూ యలమంచిలిలో సుమారు 4,000 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నారని, వారికి సరిపడ్డా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తోందని పేర్కొన్నారు. పాయకరావుపేట వెళ్లే బడి బస్సులు అన్ని స్టాప్‌లలోనూ ఆపడం లేదని, యలమంచిలి - పాయకరావుపేట మధ్య విద్యార్థుల కోసం మరో రెండు ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. దిమిలి ప్రాంతం నుండి సుమారు 100 మంది విద్యార్థులు నిత్యం యలమంచిలి వస్తున్నారని, వారికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి బాలికల కళాశాల హాస్టల్ వద్ద అనకాపల్లి-చోడవరం బస్సులు నిలుపుదల చేయాలని, పులపర్తి, పురుషోత్తపురం, లక్కవరంలో బస్సులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైపపల్లి బాలాజీ, విద్యార్థి నాయకులు కేశవ, శ్రీను, సింహాద్రి, బంగారు చిట్టి, అభి, జ్యోతి, వెంకటి, ఝాన్సీ, భవాని, కృష్ణవేణి, విజయ నాగలక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తున్న నాగజగదీష్

యువగళం పాదయాత్రలో నాగజగదీష్

ప్రజాశక్తి- అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు. కృష్ణా జిల్లాలో గన్నవరం నియోజవర్గం వీరవెల్లి నుండి మల్లవెల్లి వరకు జరుగుతున్న పాదయాత్రలో బుద్ధ నాగ జగదీశ్వరరావు లోకేష్‌తో కలిసి 6 కిలోమీటర్లు నడిచారు. జిల్లాలోని ప్రధాన సమస్యలపై గట్టిగా పని చేయాలని, తెలుగుదేశం మినీ మేనిఫెస్టో బీసీలకు రక్షణ, మహిళా శక్తి పథకాలను విస్తృత ప్రచారాలు నిర్వహించాలని లోకేష్ సూచన చేశారని నాగ జగదీష్ తెలిపారు.

తక్షణమే పెండింగ్ పనుల పూర్తి

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలో పలు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఎంపిపి గొర్లి సూరిబాబు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు ఇంకా కొన్ని గ్రామాల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ బివి సత్యవతి, డిఈ వేణుగోపాల్, ఈవోపిఆర్‌డి ధర్మారావు, వైస్ ఎంపీపీ అయిత ఆనంద రాము, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-పరవాడ : గొన్నా ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు జిబి.నాయుడు 48వ జయంతి సందర్భంగా గురువారం జివియంసి 85వ వార్డు పరిధి ఏడు మెట్లమర్రిపాలెంలోని గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. సుమారుగా 1200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 20 కంపెనీలు ప్రతినిధులతో ఇంటర్వ్యూ నిర్వహించారు. 205 మంది వివిధ కంపెనీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారు. ఈ సందర్భంగా గొన్నా ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ గొన్నా హేమచంద్ నాయుడు మాట్లాడుతూ తన తండ్రి జయంతి సందర్భంగా 205 మందికి ప్రముఖ కంపెనీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ఆనందకరంగా ఉన్నారు. కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్ఎన్.మూర్తి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీషర్ డాక్టర్ బి.ఓం నమ:శివాయ పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆశించిన వర్షాలు కురవకుంటే

ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై దృష్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రస్తుత పరిస్థితుల్లో ఆశించిన వర్షాలు కురవకుంటే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక వైపు దృష్టి సారించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికే జగన్నాధ రావు సూచించారు. ఆర్ఏఆర్ఎస్ జూబ్లీ హాల్‌లో గురువారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, అభ్యుదయ రైతులతో శిక్షణ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ఇంతవరకు 435.80 మిల్లీలీటర్లు వర్షం కురవాల్సి ఉండగా 357.80 మిల్లీ లీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైందని చెప్పారు. జిల్లాలో 11 మండలాల్లో 20 నుంచి 60 శాతం తక్కువ వర్షపాతం నమోదు జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వరి నారుమడి దశ, నాటిన తరువాత ఎండిపోవడం జరుగుతుందన్నారు. రానున్న వారం పది రోజుల్లో ఆశించిన వర్షపాతం నమోదు కాకుంటే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివిధ సాగు పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల గురించి శాస్త్రవేత్త డాక్టర్ కె.వి రమణమూర్తి వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే మోహన్ రావు, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశా దేవి, జిల్లా ఉద్యానవన అధికారి ప్రభాకర్ రావు, చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మి, శాస్త్రవేత్తలు ముకుందరావు ,విశాలాక్షి, శ్రీదేవి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఏఆర్ఎస్ అధికారి జగన్నాధరావు

గ్రామ సచివాలయాల్లో కొరవడిన సమయపాలన

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాల్లో సమయ పాలన కొరవడుతోంది. సచివాలయ సిబ్బంది ఉదయం 10.30 సమయం మించిపోయిన రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన పలువురు సచివాలయం బయట ఎదురుచూపులు చూస్తున్నారు. బుచ్చయ్యపేట సచివాలయం పరిధిలో బుచ్చయ్యపేట, ఐతంపూడి గ్రామాలకు చెందిన వారు వివిధ పనుల నిమిత్తం గురువారం సచివాలయానికి వచ్చారు. ఉదయం 10 గంటలకు సచివాలయాన్ని తెరిచి సిబ్బంది విధులకు హాజరు కావాల్సి ఉన్న ఏ ఒక్కరూ రాలేదని పలువురు మహిళలు తెలిపారు. ప్రస్తుతం చేయూత లబ్ధిదారుల నమోదుకు సంబంధించిన ధ్రువపత్రాలు మంజూరు కోసం అధిక సంఖ్యలో మహిళలు ఎదురుచూపులు చూస్తున్నారు. సదరు బుచ్చయ్యపేట సచివాలయంలో సర్టిఫికెట్ల మంజూరులో ఎక్కువ రోజులు సమయాన్ని తీసుకుంటున్నారని మహిళలు వాపోతున్నారు. అధికారుల స్పందించి సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బుచ్చయ్యపేట సచివాలయం వద్ద నిరీక్షిస్తున్న ప్రజలు

అన్ని పంటలూ ఈ-కర్షక్ యాప్‌లో నమోదు

ప్రజాశక్తి - యలమంచిలి : క్షేత్ర స్థాయిలో రైతులు సాగుచేస్తున్న అన్ని రకాల పంటలూ ఈ-కర్షక్ యాప్‌లో తప్పక నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు పునరుద్ఘాటించారు. రెండు రోజులుగా మండలంలోని పంట పొలాలను సందర్శించిన ఆయన గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. యాప్‌లో పంటల వివరాలు నమోదు చేస్తున్నపుడు గ్రామ రెవెన్యూ అధికారులు కీలకం కాగా, వారు ఎక్కువ శాతం పాల్గొనడం లేనట్లు క్షేత్రస్థాయిలో తేలడం విచారకరమన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం యలమంచిలి ఏడిఏ కార్యాలయంలో నాలుగు మండలాల వ్యవసాయాధికార్లను కలిసి పంటల స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు. ఎద్దడి పరిస్థితి నుండి వరిరైతును గట్టెక్కించే మార్గం అన్వేషించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతుల్ని మళ్లించే ఆలోచన చేయాలని సూచించారు. యలమంచిలి, తెరువుపల్లి గ్రామాల రైతుల్ని కలిసి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏడిఏ ఆర్.రవిప్రకాష్, వ్యవసాయాధికారులు సుమంత, మోహనరావు, సౌజన్య, శంకర్, గోవిందు, దేముడు, విఎఎలు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 టీమ్‌లో గవరవరం యువకుడు

ప్రజాశక్తి-చోడవరం

చంద్రునిపై కాలు మోపిన చంద్రయాన్-3కి పని చేసిన శాస్త్రవేత్తల టీమ్‌లో చోడవరం మండలం గవరవరం గ్రామానికి చెందిన కొమ్మలమంచి భరద్వాజ్ ఉన్నారు. ప్రముఖ న్యాయవాది కొమ్ములమంచి వెంకటరావు కుమారుడు భరద్వాజ్. చంద్రయాన్-3 టీమ్‌లో చోడవరం ప్రాంతానికి చెందిన శాస్త్రవేత్త ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణం. ఈ మేరకు భరద్వాజ్ తండ్రి వెంకటరావుకు పలువురు ఫోన్లు చేసి అభినందనలు తెలిపారు.

భరద్వాజ్

రెగ్యులర్ చేయాలని ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని స్థానిక ఎంఈఓ-1 లక్ష్మణరావుకు ఒప్పంద ఉద్యోగులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 12 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులగా పనిచేస్తున్నామని, వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మినిమం టైం స్కేల్ వేతనాలు అమలు చేయాలని, జులై నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. విద్యాశాఖలో అన్ని రకాల పనులను తమతో చేయిస్తూ పని ఒత్తిడిని పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ మహేష్, సిఆర్‌పి రమణ, సింహాద్రప్పుడు, భూలక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులు

రూ.7.30 కోట్లతో హౌసింగ్ కాలనీలకు తాగునీరు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

15వ ఆర్థిక సంఘం నిధులు రూ.62.80 లక్షలతో పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

ప్రజాశక్తి - యలమంచిలి

అమృత్ పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని వెనుకబడిన తరగతుల హౌసింగ్ కాలనీలకు మంచినీటి సదుపాయం కల్పించే నిమిత్తం రూ.7.30 కోట్లు మంజూరు కాగా, వాటి ప్రాజెక్టు తయారు చేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గురువారం యలమంచిలి మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమాశంలో చైర్‌పర్సన్ పీలా రమాకుమారి అధ్యక్షతన జరిగింది. అన్‌టైడ్ నిధులు రూ.62.80 లక్షలతో వివిధ వార్డుల్లో సిసి కల్వర్టులు, సిసి కాలువలు, సిసి రోడ్లు నిర్మించడానికి చేసిన ప్రతిపాదనకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రతిపాదించిన పనుల విలువ రూ.5లక్షలు, అంతకన్న తక్కువ ఉండే పనులను నామినేషన్ పద్ధతిలో చేపట్టాలని కౌన్సిల్ తీర్మానించింది. ఎడ్లగెడ్డ రిజర్వాయర్ హెడ్ స్లూయిస్ షట్టర్ ఏర్పాటు చేయడానికి రూ.5లక్షలు మంజూరు చేయడానికి ఆమోదించారు. టిడ్కో ఇళ్ల కేటాయింపులో డిపోజిట్ కట్టి ఇల్లు మంజూరు కాని లబ్ధిదారులకు సెప్టెంబరు మొదటి వారంలో వారు కట్టిన సొమ్ము తిరిగి చెల్లించడం జరుగుతుందని, లబ్ధిదారులంతా వచ్చి వారి వారి బ్యాంకు ఖతాలను తెలియజేయాలని చైర్‌పర్సన్ కోరారు. పంట కాలవ పనులు అత్యవసరంగా చేపట్టాలని సభ్యులు కోరారు. సమావేశంలో కమిషనర్ వీరయ్య, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆరెపు గుప్తా, మేనేజరు ప్రభాకరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాస్, టిపిఓ శ్రీలక్ష్మి, ఆర్ఓ నీలిమ, సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

వలస కార్మికుల మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వలస కార్మికుల మృతి కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గురువారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్ త్రినాధరావుకు సిఐటియు నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. వలస కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము మాట్లాడుతూ వలస కార్మిక చట్టం అమలు చేయాలని, ముగ్గురు వలస కార్మికుల మృతిపై విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.సోమనాయుడు పాల్గొన్నారు.

డైట్‌లో స్టూడెంట్ చాప్టర్ సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇన్నోవేషన్ స్టార్ట్ అప్ పై డైట్ ఐఇ(ఐ) స్టూడెంట్ చాప్టర్, ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఏ.దేవి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సివిల్ ఇంజనీర్ ఆచరణాత్మక విద్యను అభ్యసించాలని, తద్వారా కొత్త ఆవిష్కరణలకు నాంది పలకవచ్చని వివరించారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ కే.పార్వతి మాట్లాడుతూ డైట్‌లో ప్రపంచస్థాయి ఇంక్యూబేషన్ సెంటర్ ఉందని, విద్యార్థులు తమ ఆలోచనలను ఆవిష్కరణలుగా తీర్చిదిద్దుకోవటానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డైట్ ఐఈఐ కన్వీనర్ వై హేమంత్ కుమార్, రిసోర్స్ పర్సన్ మద్ది గంగాధర్ గుప్తా, అసోసియేట్ డీన్ అకాడమిక్స్ ఏ.కృష్ణ నాగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని లక్ష్మీపురం పిఏసిఎస్ పరిధిలో తొమ్మిది మందికి గురువారం సంఘం అధ్యక్షుడు సేనాపతి సత్యారావు బీమా నగదును పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సత్యారావు మాట్లాడుతూ రూ.3.5 కోట్లు మేర పంట రుణాలు, రూ.2కోట్లు వ్యవసాయేతర రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. 2019- 20లో వడ్డీ రాయితీ రూ.4.15 లక్షలు వచ్చిందని, 2022-23కి రూ.4.80 లక్షలు సంఘానికి లాభం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.శ్రావణ్ కుమార్, బిఎంజి.రవితేజ, డైరెక్టర్లు తాళపురెడ్డి వెంకట సత్యవీరు నాయుడు, బలిరెడ్డి సత్యారావు, సంఘం సీఈవో జివి.సత్యనారాయణ, జాజిమొగ్గల శ్రీను పాల్గొన్నారు.

ఆనకట్టను పరిశీలించిన ఇరిగేషన్ ఇఇ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం మంగలాపురం ఆనకట్టును ఇరిగేషన్ ఈఈ త్రినాధ్‌రావు, డిఈ వేణుగోపాల్ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజనుకు నీరు అందించటానికి శిరిజాం ఆనకట్టు నుంచి అప్పలరాజుపురం మీదుగా వచ్చే నీటిని మంగలాపురం ఆర్ఎస్ ఛానల్‌కు అందించి తద్వారా మంగలాపురం, కుముందాంపేట, విజయరామరాజుపేట గ్రామాలకు అందించే ప్రక్రియ చేస్తామని తెలిపారు. శుక్రవారం నుంచి కాలువల జంగిల్ క్లియరెన్స్ చేపడతామని సర్పంచ్ యల్లపు విజయకుమార్ తెలిపారు. నీటి విడుదలకు సహకరించిన శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, జెడ్‌పిటిసి దొండా రాంబాబుకి రైతులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయకట్టు భూములను పరిశీలిస్తున్న దృశ్యం

మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు

కట్టబెట్టడంలో జివిఎంసి అధికారుల పాత్ర

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో జీవీఎంసీ అధికారుల పాత్ర ఉందని సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, సిపిఐఎంఎల్ జిల్లా కన్వీనర్ పిఎస్ అజయ్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అనకాపల్లి, గాంధీనగరం, మిరియాల కాలనీ టౌన్ సర్వే నెంబర్ 348లోని మున్సిపల్ స్థలం తమది కాదని, విచారణకు ఎలాంటి నోటీసు ఇవ్వమని జీవీఎంసీ అధికారులు చెప్పడం చూస్తే ఈ విషయం అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ స్థలం కబ్జాకు గురవుతుందని, దానిని స్వాధీనం చేసుకొని విశాఖ గ్రంథాలయం తరహాలో బహుళ ప్రయోజనకారి పౌర గ్రంథాలయాన్ని నిర్మించాలని కోరుతూ వామపక్ష పార్టీల తరపున జీవీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఈ ఏడాది జూన్ 19న వినతిపత్రాలు ఇచ్చామని, దీనిపై విచారణ చేయాలని కోరామని తెలిపారు. కాని నేటి వరకు జివిఎంసి అధికారులు ఎలాంటి విచారణ చేపట్టడంగాని, అక్కడ నిర్మాణాలను నిలిపివేయడం చేయలేదని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ గాంధీనగరం ప్రభుత్వ భవనాలు, స్థలాలను పరిశీలించారు గానీ కళ్ళ ముందే వున్న జీవీఎంసీ ఆక్రమిత స్థలం వైపు కన్నెత్తి చూడలేదని ఆరోపించారు. తమ ఫిర్యాదుపై జీవీఎంసీ తీసుకున్న చర్యలను గూర్చి సమాచారం హక్కు చట్టం ద్వారా తాము కోరగా ఈనెల 21న జవాబు ఇస్తూ 563.31 చదరపు గజాల భూమి ప్రైవేటు భూమని జవాబు ఇచ్చారని, ఫిర్యాదు చేసిన వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని జావాబులో అంగీకరించారని తెలిపారు. 60 చదరపు గజాల లోవర్ ఇన్ కం గ్రూప్ ఇంటిని చూపి 11 సెంట్లు మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో జీవీఎంసీ అనకాపల్లి జోన్ అధికారుల పాత్ర వుందని తాము చేసిన నిర్ధారణ దీంతో రుజువైందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అనకాపల్లి జోన్ కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారుల అధికార దుర్వినియోగంపై విచారణ కోరుతూ లోకాయుక్త వద్ద కేసు దాఖలు చేసినట్లు వెల్లడించారు.

నేడు షిర్డీ సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం సోమవారం గ్రామంలో శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ గొంతుని శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో శుక్రవారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్ పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం పల్సర్ బైక్ రమణ రేలే రేలారి కార్యక్రమం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంతుని నాగరత్నం, మాజీ ఎమ్‌పిటిసి గొంతుని పైడితల్లి పాల్గొన్నారు.

మద్యాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్న వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి : మద్యంపై భవిష్యత్తులో రాబోయే ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పు తెస్తున్న దేశంలో ఏకైక ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వమేనని టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు ఊరు వాడ తిరిగి, దశల వారీగా మద్యపానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఇప్పుడు అదే ఆదాయాన్ని అప్పుల కోసం తాకట్టు పెట్టడం సిగ్గుచేటన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గంజాయి, మద్యం, డ్రగ్స్, భూకబ్జాలు, ఇసుక, మైన్, సహజ వనరులు దోపిడీ జరుగుతుందన్నారు. సామాన్య మధ్యతరగతి, ప్రజలపై పన్నుల భారాలు వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వెంకటరావు పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

ప్రజాశక్తి- అనకాపల్లి : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామం ఎన్జీవో కాలనీలో మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్, పంచాయతీ నిధులు రూ.30 లక్షలతో ప్రధాన మేజర్ కాలువ నిర్మాణ పనులను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడితే కాలనీ మొత్తం మురుగునీటిలో మునిగితుండేదని, కాలనీవాసులు మంత్రి అమర్నాథ్ దృష్టికి డ్రైనేజీ సమస్యను తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పవరపు లక్ష్మీ ప్రసన్న వరహాలరావు, భీశెట్టి జగన్, బుజ్జి, చలం పాల్గొన్నారు.

కెజిబివి పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక ఎంఈఒ-2 బిఎస్ఎన్ మూర్తి గురువారం సందర్శించి పరిశీలించారు. నాడు-నేడు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు పట్టీలను తనిఖీ చేశారు. విద్యా బోధన తదితర అంశాలపై సిబ్బందితో సమీక్షించారు.

రామాలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని పరవాడపాలెం గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి, నూతన విగ్రహాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ బలిజి ముసలినాయుడు మంగ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి నిర్మాణం చివరి దశకు వచ్చిందని తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజలు, సిపిఎం నాయకులు

నిరసన కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కె.కోటపాడు : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 30 నుంచి సెప్టెంబరు 4వ తేదీ వరకు జరుగు నిరసన కార్యక్రమాలకు సంబంధించి వాల్ పోస్టర్లను మండలంలోని సింగన్నదొరపాలెంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వనము సూర్యనారాయణ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే రద్దు చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, సోమనాథ్ కమిటీ సిఫార్సు అమలు చేసి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయొద్దని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బండారు నాగయ్య, రొంగలి సురేషు, కాగిత దేవుడు, పళ్ళ రాజు, కోట ఈశ్వరరావు, ఈ.పెదరాయుడు పాల్గొన్నారు.

వరలక్ష్మి వ్రతం పూజా సామగ్రికి ఎగబడ్డ భక్తులు

ధరలు రెట్టింపైనా తగ్గని కొనుగోళ్లు

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి మెయిన్ రోడ్డంతా గురువారం కిక్కిరిసిపోయింది. దిమిలి రోడ్డు జంక్షన్ నుంచి బస్టాండ్ వరకూ ఇరువైపులా గురువారం ఉదయానికే వందల సంఖ్యలో అమ్మకం దుకాణాలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా అధికసంఖ్యలో పూజా ద్రవ్యాల కొనుగోలుకు కోసం ఎగబడ్డారు. పూలు, పళ్ల రేట్లు రెట్టింపైనా భక్తులు ఎగబడి మరీ కొనుగోలు చేశారు. గురువారం యలమంచిలి మార్కెట్లో పూలధరలు పరిశీలిస్తే... మల్లెపూలు కేజీ రూ.700 నుంచి రూ.900, కనకాంబరాలు కేజీ రూ.800 నుంచి రూ.1300, చామంతి కేజీ రూ.200 నుంచి రూ.350, బంతి పూలు రూ.50, తామర పువ్వు ఒక్కొక్కటి రూ.30 ధర పలికాయి. వీటితో పాటు యాపిల్, దానిమ్మ, మొక్కజొన్న, ద్రాక్ష, బత్తాయి రేట్లు కూడా కేజీ దగ్గర 30 నుండి 40 శాతం పెరిగాయి.

వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- అనకాపల్లి : ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి వైవి సుబ్బారెడ్డి గురువారం అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించారు. మార్కెట్ యార్డ్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన్ను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలకా యశోద రవి, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బివి.సత్యవతి, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మార్కెట్ శాఖ ఏడి రవి కిరణ్, కార్యదర్శి డి శకుంతల, ఉపాధ్యక్షులు కరక సోమినాయుడు, మెంబర్లు నీటిపల్లి లక్ష్మి, మరిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూకరత్నం, దాడి తులసి కుమారి, బొడ్డు అచ్చిరాజు, పిట్ట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కృష్ణ, ఒమ్మి మెధుబాబు, కొణతాల విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ పాల్గొన్నారు.

బతికేది ఎలా?

-అందని వేతనాలు
- పారిశుధ్య కార్మికుల అవస్థలు

ప్రజాశక్తి-మాడుగుల:ప్రభుత్వ ఉద్యోగులు అయినా, ప్రైవేట్ ఉద్యోగులు అయినా ఒక నెల జీతం రాకపోతే విలవిల లాడిపోతారు. మరి ఏడాదికి పైగా జీతం అందకపోతే సదరు సగటు మనిషి పరిస్థితి ఏమిటి. ఇదే పరిస్థితుల్లో పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లు 14 నెలలుగా జీతాలు అందక, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లకు గత చాలా కాలం నుండి జీతాలు రాలేదు. పంచాయతీ నిధుల్ని ప్రభుత్వం దారి మళ్లించి వేరే అవసరాలకు మళ్లించడంతో పంచాయతీల వద్ద చిల్లి గవ్వ కూడా లేకుండా పోయింది. దీంతో, కార్మికులకు జీతాలు చెల్లించలేదు. ఏకంగా అనేక నెలలుగా జీతాలు రాకపోవడంతో ఈ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబంలో ఎవరో ఒకరు కూలి పనులకు వెళ్లి వచ్చే ఆదాయంతో తలో, గంజి తాగి బతుకుతున్నారు.అనేక పంచాయతీలలో కొన్ని సంవత్సరాల కిందట నియమించబడిన గ్రీన్ అంబాసిడర్‌లు, వీధి లైట్లు, ఇతర విద్యుత్ సహాయకులు పరిస్థితి కూడా ఇలాగే వుంది.

మండలంలో సుమారు 200 మంది కార్మికులు ఈ విదంగా ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులకు సేఫ్టీ బూట్లు, గ్లౌజులు, చీపుర్లు తువాల్లు, సబ్బులు ఇతర పరికరాలు సైతం ఇవ్వలేదు. టెండర్ విధానం రద్దు చేసి ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించాలని కోర్టు తీర్పు వచ్చినా ఫలితం లేకుండా పోయింది. కార్మికులతో పాటు సర్పంచ్‌లు సైతం ఇక్కట్లు పడుతున్నారు. నిధులు లేకున్నా పారిశుధ్య పనులు జరగాలి కాబట్టి మైనర్ పంచాయతీలలో తమ స్వంత నిధులు ఖర్చు పెట్టీ కొన్ని పనులు చేయిస్తున్నారు. పంచాయతీ నిధులు ఇతర అవసరాల కోసం దారి మళ్ళించడం తో ఈ పరిస్థితి తలెత్తిందని ప్రతిపక్ష సర్పంచ్‌లతో సహా అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

చెత్తను తరలిస్తున్న పారిశుధ్య కార్మికులు

యాదవులు ఐక్యంగా ఉండాలి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:యాదవులు కలిసి మెలసి ఐక్యతతో ఉండి ఆదర్శప్రాయంగా నిలవాలని తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకా లోవరాజు యాదవ్ పిలుపునిచ్చారు. కొత్త వీధి వేణుగోపాల స్వామి ఆలయం వద్ద యాదవ సంఘం టౌన్ అధ్యక్షులు ఒమ్మి నూకరాజు యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ, నర్సీపట్నం సంఘాన్ని అనకాపల్లి జిల్లాలోని ముందంజలో ఉంచడానికి కృషి చేయాలన్నారు. ఇందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లాలోని యాదవ సంఘంకు ప్రత్యేక స్థానం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. తెలుగు యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈగల వెంకట అప్పారావు (పెట్రోల్ బంకు అప్పారావు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వంశీ నర్సింగ్ రావు మాట్లాడారు. ముందుగా తెలుగు యాదవ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లోవరాజు, అప్పారావులను ఘనంగా సత్కరించారు. అనంతరం నూకరాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర నాగేశ్వరరావు, నీలాద్రి విజయ్, ఎలమంచిలి శ్రీను, ఒమ్మి మహేష్ కుమార్, వియ్యపు అప్పారావు, బర్ల గోవింద, ఈగల రమణ, ఒమ్మి రాము, కన్నబాబు, తాతబాబు, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శేఖర్

ఘనంగా మరిడిమాంబ పండుగ

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు నిర్వహించారు. శ్రావణమాసం కావడంతో పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు అమ్మవారి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణ అందర్నీ ఆకట్టుకుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు పలు రకాల ప్రసాద వితరణ చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అమ్మవారిని దర్శించుకున్నారు.

బారులు తీరిన భక్తులు

మత్స్యకార మహిళల నిరసన

ప్రజాశక్తి-నక్కపల్లి:హెటిరో డ్రగ్స్ కంపెనీ వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి విడిచి పెట్టడం తో చేపలు వాసన వస్తున్నాయని, అమ్మితే కొనేందుకు ఎవ్వరూ ఆసక్తి చూప లేదని గంపలతో చేపలు విక్రయించే మత్స్యకార మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్త పైప్ లైన్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత ధర్నా 625వ రోజుకు చేరింది. గురువారం ఆందోళన శిభిరం లో పెద్ద సంఖ్యలో ఊరూరా గంపలతో చేపలు అమ్మే మత్స్యకార మహిళలు పాల్గొన్నారు. పైపులైనుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఇప్పటికే కంపెనీ వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి వదలడం తో మత్స్య సంపద పూర్తిగా నశించి పోయిందన్నారు.కొద్దో ,గొప్పో చేపలు పడితే వాటిని గంపలు నెత్తిన బెట్టి ఊరూరా తిరుగుతూ అమ్మితే కొనేందుకు ఎవ్వరు ముందుకు రావలేదన్నారు. చేపలు వండుకుని తింటే రసాయన వాసన వస్తుందని అంటున్నారని, దీంతో తమ ఉపాధికి గండి ఏర్పడుతుందని మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే పరిస్థితి ఇలా ఉంటే కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తే తమ ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 625 రోజుల నుండి ఆందోళన చేస్తుంటే నేటి వరకు సమస్య పరిష్కారానికి మార్గం చూడకపోవడం దారుణమన్నారు.ప్రభుత్వం ,అధికార యంత్రాంగం స్పందించి మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ పైపులైన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారు నాయకులు పిక్కి కోదండరావు, భూలోక, మత్స్యకార మహిళలు పాల్గొన్నారు .

నిరసన చేపడుతున్న మహిళలు

అటవీ హక్కు చట్టాలు నిర్వీర్యం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేశారని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తెలిపారు. అనకాపల్లి ప్రథమ జిల్లా మహాసభలు స్థానిక ఎన్జీవో హెూంలో గురువారం ప్రారంభమ య్యాయి ఈ సభలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆవుల శేఖర్ మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలోనూ మహిళలకు రక్షణ లేదన్నారు. పేదవాడి బతుకులు ఛిద్రం చేసారని విమర్శించారు. ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివలంక కొండలరావు, ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావు వెంకట జగ్గారావు, మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి బందుల సుబ్బలక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి గురుబాబు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం సభ్యులు

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గొలుగొండ:మండల అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎఐఎం) నూతన మండల కమిటీ ఎన్నికైంది. ఈ మేరకు మండల కేంద్రంలో ఎయిమ్ సమావేశం నిర్వహించారు. ఏపి అడిషనల్ డిజిపి, ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షులు పివి.సునీల్‌కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కె.చినదేముడు ఆదేశాల మేరకు గొలుగొండ ఏఐఎం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా చిట్ల అప్పారావు, వైస్ ప్రెసిడెంట్‌గా కుపరాల నర్శింగరావు, కార్యదర్శిగా బోడారపు అప్పారావు, కన్వీనర్‌గా జువ్వల మొజేష్ (వరహాలబాబు), కోకన్వీనర్స్‌గా బోడారపు సాయికిరణ్, చింతల శ్రీను, అడ్డాల కృష్ణ, మెలిపాక శివ, గౌరవ సలహాదార్లుగా కాపారపు అప్పారావు, వేములపూడి అప్పారావు(ఆనంద్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ వీరబాబు, జిల్లా గౌరవ సలహాదారులు చిట్ల అప్పారావు, గొలుగొండ, జోగుంపేట, అమ్మపేట, గాదంపాలెం, కె.ఎల్లవరం, గింజర్తి, కొత్తమల్లంపేట కార్యకర్తలు పాల్గొన్నారు.

అటవీ శాఖ ప్రాంతం పేరుతో..

రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత

-అవస్థలు పడుతున్న పలు గ్రామాల గిరిజనులు

ఆసాబుపేట వెళ్లే రోడ్డు

ప్రజాశక్తి-కోటవురట్ల:దశాబ్ద కాలంగా అసంపూర్తిగా వదిలేసిన తడపర్తి శ్రీరాంపురం రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయమై తమ ఆవేదనను విలేకర్లకు వెలిబుచ్చారు.. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు కోట్ల నిధులతో 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం పనులు ప్రారంభించగా 2కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. మిగతా 3 కిలోమీటర్లు రోడ్డు నిర్మించాల్సి ఉండగా అటవీ శాఖకు సంబంధించిన ప్రాంతంలో కలిసి ఉందని రోడ్డు నిర్మాణం నిలిపివేశారు. వాస్తవానికి అటవీ ప్రాంతం భూమి కేవలం 1.50 కిలోమీటర్లు మాత్రమే ఉందని, ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా పట్టించుకోలేదని, రోడ్డు నిర్మాణం మధ్యలో నిలిచి పోవడంతో బోయినకొత్తూరు, తాడపర్తి, శ్రీరాంపురం, ఆక్సెపేట గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నెల కొంది. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు కూడా అందలేదని, రైతులు తమ ఉత్పత్తులు విక్రయిం చుకునేందుకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

తడపర్తి, శ్రీరాంపురం వెళ్లే రోడ్డు

రోడ్డు లేక అవస్థలు

రోడ్డు నిర్మాణం మధ్యలో నిలిచి పోవడంతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ ఉత్పత్తులు, అమ్మకాలు చేపట్టడం కోసం ఇబ్బందులు పడు తున్నాం. 108 సేవలు సక్రమంగా అందలేదు. దీంతో అవస్థలు పడుతున్నాం.

గంచిమల్ల పాప,
మాజీ సర్పంచ్

రోడ్డు నిర్మాణం చేపట్టాలి

రోడ్డు నిర్మాణం మధ్యలో నిలిచి పోవడంతో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలు, అత్యవసర పరిస్థితిలో అవస్థలు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి రోడ్ నిర్మాణం చేపట్టాలి.

మిరపల వెంకటరమణ,
గ్రామస్తుడు

ద్వైవార్షిక నగదు మంజూరు

విశాఖ జిల్లాలో 7,014 మందికి రూ.8.84 కోట్లు, అనకాపల్లి జిల్లాలో 6217 మందికి రూ.7.58 కోట్లు జమ

చెక్కు అందిస్తున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-విశాఖపట్నం : అర్హులై ఉండి వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా విశాఖ జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలకు అర్హత కలిగి లబ్ధిపొందని లబ్ధిదారులకు జిల్లాలో 7,014మంది లబ్ధిదారులకు రూ.8.84 కోట్లు జమచేస్తున్నట్లు చెప్పారు. ఇందులో అమ్మఒడి పథకం కింద 593 మందికి రూ 88.95 లక్షలు, చేదోడు పథకం కింద 2.668మందికి రూ.2.66 కోట్లు, ఇబిసి నేస్తం కింద 241 మందికి రూ.36.00 లక్షలు, మత్స్యకార భరోసా కింద రూ.10వేలు చొప్పున 11 మందికి, వసతి దీవెన పథకం కింద 1,293 మందికి రూ.1.12 కోట్లు, విద్యా దీవెన కింద 2,194 మందికి రూ.3.78 కోట్లు, వ్యవసాయం కింద 14 మంది లబ్ధిదారులకు రూ.70 వేలు వ్యక్తిగత ఖాతాలో జమచేసినట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం నమూనా చెక్కును ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు.

అనకాపల్లి:జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హత గల 6,217 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.7,58,49,019 జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. వర్చువల్ ద్వారా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కలెక్టరు మాట్లాడుతూ ద్వైవార్షిక నగదు మంజూరులో భాగంగా 366 లబ్ధిదారులకు అమ్మఒడి ద్వారా ఉరూ.54.90 లక్షలు, 1,895 మందికి చేదోడు పథకంలో రూ.కోటి 89 లక్షల 50 వేలు, ఈబీసీ నేస్తంగా 111 మందికి రూ.16.65 లక్షలు, మత్స్యకార భరోసా కింద 23 మందికి రూ.2.30 లక్షలు, విద్యా దీవెన కింద 1,615 మందికి రూ.2,12,30,756, వసతి దీవెన కింద 1,233 మందికి రూ.కోటి 7లక్షల 24 వేలు, వైయస్సార్ ఆసరాగా 579 మందికి రూ.కోటి 57 లక్షల 93 వేల 263, వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీగా 395 మందికి రూ.17.66 లక్షలు లబ్ధి చేకూరిందని వివరించారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్ డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, డిఆర్డిఏ ఎపిడి డైజీ, డిఎల్డివో ఉదయశ్రీ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బోసిపోయిన మార్కెట్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కిటకిటలాడాల్సిన మార్కెట్ బోసి పోయింది. అధిక ధరల కారణంగానే ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదని స్థానికులు చెపుతున్నారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావటంతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. వ్రతంకు కావలసిన పూజ సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడుతుంటాయి. కానీ, నర్సీపట్నంలో అందుకు భిన్నంగా మార్కెట్లు దర్శనమిచ్చాయి. పూల, పండ్ల ధరలు అమాంతం ఆకాశా న్నంటాయి. డిమాండ్ పెరగడంతో వ్యాపారులు పూలు, పండ్ల ధరలు అమాంతం పెంచేశారు. తప్పనిసరి కావడంతో కొనక తప్పక మహిళలు కొనుగోలు చేశారు.

ఖాళీగా ఉన్న దుకాణం

బాలిక మృతిపై విచారణ

ప్రజాశక్తి -యస్.రాయవరం:మండలంలో ఇటీవల బంగారమ్మపాలెంలో డెంగీతో బాలిక మృతి చెందడంపై గురువారం జిల్లా మలేరియా అధికారి కె.వరహాలుదొర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎస్ వి.శక్తి ప్రియ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ శక్తిప్రియ మాట్లాడుతూ, బాలికకు 13వ తేదీన జ్వరం రావడంతో ఆర్ఎంపీ వద్ద వైద్యుఇన ఆశ్రయించారని, 16న పిట్స్ రావడంతో నక్కపల్లి ఏరియా ఆసుపత్రికి, అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కు పరిస్థితి విషమించడంతో కెజిహెచ్‌కు తరలించారన్నారు. 20న కె.జి.హెచ్ లో మృతి చెందిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి వరహాల దొర మాట్లాడుతూ, ఆర్ఎంపీల వద్ద వైద్యం తీసుకోవడంతో బాలిక మృతి చెందదని, ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలన్నారు. అంతరం ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి నాయుడు, ఆరోగ్య విస్తరణ అధికారి టి.నాగేశ్వరరావు, హెల్త్ విజిటర్ ఎస్.సూర్యకుమారి పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న అధికారులు

కామేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-యస్.రాయవరం:కొరుప్రోలు గ్రామం లోని సుందరం కాలనీలోని ప్రఖ్యాత రంగస్థల నటులు, దర్శకులు, గాయకులు కీర్తిశేషులు నాగం కామేశ్వరరావు గురువారం పదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కళాకారుల సమక్షంలో ఘంటసాల మధుర గీతాలాపన వీనుల విందుగా సాగింది. ఈ కార్యక్రమంలో గాయకులు దొరబాబు, ప్రముఖ హార్మోనిస్టు మల్లేశ్వరరావు, గాయకులు శర్మ మాష్టారు, అచ్యుతరావు, రాము పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కుటుంబీకులు

చంద్రబాబును సత్కరిస్తున్న దిలీప్ సి బైరా

చంద్రబాబును కలిసిన బైరా అధ్యక్షులు

ప్రజాశక్తి - విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును బైరా ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు దిలీప్ సి బైరా హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని పలు అంశాలపై చర్చించారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గురువారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, నర్సీపట్నం మున్సిపాలిటీ జనాభా సుమారు 80వేలకు పెరిగిందని, కార్మికులు మాత్రం 80 మంది ఉన్నారని తెలిపారు. ఇతర పనులకు పోను పారిశుధ్యం పనులు చేస్తున్న వారు 60 మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. జనాభాకు తగినట్లుగా పారిశుధ్య కార్మికులు లేక పోవడంతో తీవ్రమైన పని భారం పండిందన్నారు. దీనికి తోడు డస్ట్ బిన్స్, పుష్‌కార్టులు, చీపురులు, యూనిపామ్, గ్లౌజులు, సబ్బులు కొబ్బరి నూనెలు ఇవ్వలేదని విమర్శించారు.పారిశుధ్య పనులకు లక్షలు రూపాయలు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన యంత్రాలు, వాహనాలు మరామ్మత్తుకు గురై మూలకు చేరాయని దుయ్యబట్టారు. క్యాబ్ ఆటోలకు డ్రైవర్లు నియమించకుండా పారిశుధ్య కార్మికలను డ్రైవర్లు గా వాడుతున్నారన్నారు. చేయక పోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ బెదిరింపులుకు పాల్పుడతున్నారని తెలిపారు. 2001లో 3నెలలు, 2023లో ఏప్రీల్, మే నెలల ఎరియర్స్ చెల్లించి, మున్సీపాల్టిలో జనాభాకు తగ్గట్టుగా పారిశుద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో సంఘం నాయకులు కుపరాల రాజు, బోర్రా శ్రీను, టి.అనంద్, వి.రమణ, ఎ.దేముడు. పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

రామాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట:మండలంలోని కొండెంపూడి గ్రామంలో విశాఖ డెయిరీ నిధులతో చేపడుతున్న సీతారామాలయం నిర్మాణ పనులకు తొలి విడతగా 5 లక్షలతో పనులు చేపట్టారు.మలి విడతలో భాగంగా విడుదల చేసిన రూ.5 లక్షల చెక్‌ను విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ అదేశాలతో డెయిరి డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ గురువారం స్థానిక పాలసంఘం అధ్యక్షులు దొండా శ్రీనుకు అందజేసారు.ఆలయ నిర్మాణం పూర్తి అయిన వెంటనే విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యన్నంశెట్టి అచ్చింనాయుడు, స్థానిక పాల సంఘం అధ్యక్షులు సచివాలయ కన్వీనర్ దొండా శ్రీను, బుచ్చయ్యపేట కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, కిత్తంపేట పాల సంఘం అధ్యక్షులు సతీష్, మేనేజర్ ప్రసాద్, సూపర్ వైజర్ అప్పారావు డి.సురేష్, ఆది విష్ణుమూర్తి పాల్గొన్నారు.

చెక్కును ఇస్తున్న గేదెల సత్యనారాయణ

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పొంతరోడ్డు రోడ్డు ఆక్రమణలపై స్పందనలో ఫిర్యాదుపై తహశీల్దార్ ఆనంద్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సర్వేయర్ డిటి బాలరాజుదొర, వీఆర్వో రాజు గురువారం రైతుల రహదారి అడ్డంకి దగ్గరుండి తొలగించారు. పంట పొలాలకు రహదారి సౌకర్యం కల్పించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

వర్షంతో రైతన్నల హర్షం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు ముఖం చాటేయడంతో వరి ఆకు ఎండిపోతుండగా, కొన్ని చోట్ల వరి నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో వర్షం కురవడంతో వరికి ఊపిరిచ్చినట్లు అయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. పొలాల్లోకి కాస్త వర్షపు నీరు చేరింది .

పాఠశాలల్లో చంద్రయాన్-3 సంబరాలు

ప్రజాశక్తి-కె.కోటపాడు

చంద్రయాన్-3 విజయవంతమైన నేపథ్యంలో మండలంలోని అనేక పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులంతా జాతీయ జెండాలతో జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి స్థానిక అయ్యన్న విద్యాసంస్థల తరఫున అభినందనలు తెలుపుతూ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించడం మన అదృష్టమన్నారు.

కలెక్టరేట్ (విశాఖ): 41 రోజులు చంద్రయాన్-3 గగనతలంలో తిరిగి దిగ్విజయంగా చంద్రుడి పై ల్యాండ్ అవ్వడం యావత్ భారత దేశానికి గర్వకారణమని, ఇది భారతదేశంలోని 140 కోట్ల ప్రజల విజయంగా భావిస్తున్నామని డివైఎఫ్ఐ విశాఖ జిల్లా అధ్యక్షుడు యుఎస్ఎన్ రాజు, కార్యదర్శి సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు పేర్కొన్నారు. చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం వ్యక్తంచేస్తూ సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాతో విజయోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇస్రో శాస్త్రవేత్తలు, ప్రయోగంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు.

విశాఖలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన సంబరాలు చేస్తున్న విద్యార్థులు

నక్కపల్లి:చంద్రయాన్- 3 విజయవంతం పై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నక్కపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపల్ కెఎస్ఆర్ కుమారి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు చేసిన పలు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో భారత శాస్త్రవేత్తల కృషి ప్రపంచ నలుమూలలకు తెలిసిందన్నారు.విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబట్టి జయహెూ భారత్, జయహెూ చంద్రయాన్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, జాయ్, రజిత, సుప్రియ, కుమారి, శ్రావణి పాల్గొన్నారు.

రాజయ్యపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నారాయణరావు ఆధ్వర్యంలో చంద్రయాన్ - 3 విజయవంతంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు జాతీయ జెండా చేతబట్టి చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సన్యాసిరావు, ఇంద్ర, లావణ్య, భారతి, సూర్య కుమారి, అర్జున అప్పారావు, చిరంజీవి, సునీల్, కిషోర్ పాల్గొన్నారు.

గొలుగొండ: చంద్రయాన్-3 విజయం కావడంతో జోగుంపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం సరోజిని, ఉపాధ్యాయులు హర్ష్యం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు భారతదేశం పేరు ప్రఖ్యాతలు చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంబరాలు చేస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయులు